క్లుప్తంగా

7న ఉపాధ్యాయుల పోరుబాట



కంచికచర్ల: ఉపాధ్యాయుల ఆర్థికపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద శుక్రవారం ఫ్యాప్టో నాయకులు శుక్రవారం పోరుబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఈనెల ఏడోతేదీన విజయవాడలో తలపెట్టిన పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఫ్యాప్టో నాయకులు వేముల భిక్షమయ్య, షేక్ ఇస్మాయేలు, నంద్రు సురేష్, బళ్లా రవికుమార్, పులి శ్రీనివాసరావు, ఫణీంద్ర, పి.నాగేశ్వరరావు, మురళీకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాయినాథుడికి పూజలు



జగ్గయ్యపేటఅర్బన్: పట్టణంలోని ఆనంద సాయి ఆలయంలో గురువారం రాత్రి ఆనందసాయి మహా సమాధి అలంకారాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణ మొత్తం వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ఆనందసాయి సన్నిధి వద్ద మహా సమాధిని ఏర్పాటుచేసి పుష్పాలతో అలంకరించారు. భారీసంఖ్యలో భక్తులు సాయినాథుడిని దర్శించుకుని పూజలు చేశారు.

జీఎస్టీ తగ్గింపుతో రైతులకు మేలు : ఏవో



నందిగామరూరల్: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినందున రైతులు, వ్యవసాయ రంగానికి ఎంతో మేలు చేకూరనుందని నందిగామ వ్యవసాయాధికారి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని అనాసాగరంతోపాటు పలు గ్రామాలలోని రైతులకు జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. ఏవో మాట్లాడుతూ కేంద్రం వ్యవసాయ రంగానికి మేలు చేసేలా జీఎస్టీని 12 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించినట్లు వివరించారు. వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఒకేషనల్ విద్యలో శిక్షణ

కంభంపాడు(వత్సవాయి):దసరా సెలవుల నేపథ్యంలో కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులు పదిరోజుల పాటు ఒకేషనల్ విద్యలో శిక్షణ పొందారు. పాఠశాల ఒకేషనల్ ట్రైనర్ గద్దల త్రిలోక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మధిర పట్టణంలోని హోండా మరియు సిద్ధిక్ మోటార్స్‌లో విద్యార్థులు ఇంటర్న్‌షిప్ చేశారని పాఠశాల హెచ్ఎం వి.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. మోటార్ విభాగంలో విద్యార్థులు శిక్షణ పొందినట్లు వివరించారు.

స్వచ్ఛత అవార్డులకు ఎంపిక

నందిగామరూరల్: స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని గోళ్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మాగల్లు అంగనవాడీ కేంద్రాలు స్వచ్ఛత అవార్డులకు ఎంపికయ్యాయి. ప్రతి నెలా మూడో శనివారం పీహెచ్‌సీ, అంగన్‌వాడీ సిబ్బంది ఆయా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం మెరుగ్గా ఉండటంతో పీహెచ్‌సీ, అంగన్‌వాడీ కేంద్రాలను స్వచ్ఛత అవార్డులకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

తిరుమలగిరి(జగ్గయ్యపేట): వెంకటేశ్వరస్వామి ఆలయంలోని నిత్యాన్నదాన పథకానికి పల్నాడుజిల్లా వెంకటాయపాలెంనకు చెందిన మేళం సాంబశివరావు దంపతులు రూ.25వేలు విరాళాన్ని అందించారు. దాతలకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఈవో సాంబశివరావు, రుక్మాందరావు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన దసరా ఉత్సవాలు

కంచికచర్ల: నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో దసరా ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాదేవి అయా అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా, దసరా పండుగను ప్రజలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారిని రాజరాజేశ్వరీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా శమీ పూజ నిర్వహించారు. కంచికచర్లలోని శివసాయిక్షేత్రం, మహాలక్ష్మి ఆలయం, వాసవి కన్యకాపరమేశ్వరి, నాగలక్ష్మి ఆలయాలు, ఫైర్ స్టేషన్ రోడ్డు, వసంతకాలనీ, ఇందిరాకాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పందిళ్లతోపాటు మండలంలోని పరిటాల, గండేపల్లి, కొత్తపేట, మున్నలూరు, మోగులూరు చెవిటికల్లు, పెండ్యాల, కీసర, వేములపల్లి, గొట్టుముక్కల పేరకలపాడు తదితర గ్రామాల్లో కనకదుర్గాదేవి అమ్మవారికి దసరా సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించగా, తీన్‌మార్ డ్యాన్స్‌లతో యువత సందడి చేశారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు:దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం ఎంతో వైభవంగా ముగిశాయి. శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో పదిరోజులపాటు కుంకుమ పూజ, ప్రత్యేక హోమాలు, అభిషేకాలు చేశారు. దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారి ఆలయంలో శమీపూజ నిర్వహించగా, ఆలయ ఈవో కిషోర్‌కుమార్, ఏఈఓ జంగం శ్రీనివాసరావు, పాకవర్గసభ్యులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా నవాబుపేటలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని వైఎస్సార్‌సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జీ తన్నీరు నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పెనుగంచిప్రోలు శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయం, నవాబుపేటలో శివాలయం ఆధ్వర్యంలో శమీపూజ నిర్వహించారు.

వత్సవాయి మండలంలో...

వత్సవాయి: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం విజయదశమి రోజున అమ్మవారు రాజరాజేశ్వరీదేవిగా దర్శనమివ్వగా, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఒకచేట చేర్చి ఆడిపాడారు. వత్సవాయి, మంగొల్లు, పోలంపల్లి, కంభంపాడు, లింగాల, చిట్టేల, మక్కపేట, భీమవరం గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఉన్న పెద్దకాలువలు, చెరువులు, మునేటిలో బతుమ్మలను నిమజ్జనాలు చేయగా అమ్మవారి ప్రతిమలను నిమజ్జనం కోసం కృష్ణానదికి తరలించారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు: విజయదశమి సందర్భంగా వీరులపాడు మండలంలోని ఆయా గ్రామాల్లో దుర్గామాతను భక్తులు రాజరాజేశ్వరీదేవిగా ఆలంకరించి పూజలు చేశారు. పెద్దాపురం గ్రామంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని రాజరాజేశ్వరీదేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. రాత్రికి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలాడి అమ్మవారిని గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. మండలంలోని అల్లూరులోని సీతారామచంద్ర స్వామి సహిత మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్తలు అల్లూరు భాస్కరరావు, అంజనీదేవి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి విశేష పూజలు చేశారు.

జగ్గయ్యపేట మండలంలో...

జగ్గయ్యపేట: దసరా పండుగ సందర్భంగా పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ప్రతిమలను గురువారం రాజరాజేశ్వరీ దేవిగా అలంకరించారు. భక్తులు అమ్మవార్లకు శాంతి పూజలు, శోభాయాత్రలు నిర్వహించారు. తిరుమలగిరి, ముక్త్యాల, చిల్లకల్లు, షేర్‌మహ్మద్‌పేట, కె.అగ్రహారం, గౌరవరం తదితర గ్రామాల్లోని అమ్మవార్లు రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. వేదాద్రిలో ఏర్పాటు చేసిన అమ్మవారి మంటపాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు దర్శించుకుని పూజలు చేశారు.

జగ్గయ్యపేట పట్టణంలో..

జగ్గయ్యపేటఅర్బన్ : విజయదశమి పర్వదిన వేడుకలను జగ్గయ్యపేటలో గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా అమ్మవారి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. శ్రీరాజరాజేశ్వరీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక నకాశిబజారులోని శ్రీకనకదుర్గ ఆలయం, అద్దాలబజారులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి వెండి దేవాలయం, శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయం, దుర్గాపురంలోని శ్రీదుర్గామల్లేశ్వరస్వామి, చెరువుబజారులోని శ్రీరేణుకాపరమేశ్వరి, శ్రీచంద్రమౌళీశ్వరస్వామి ఆలయాల్లో (పెద్ద శివాలయం) అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి కుంకుమపూజలు, అర్చనలు నిర్వహించారు. కోదాడ రోడ్‌లోని కలకత్తా కాళీమాత విశ్వరూప శివదుర్గాభవాని అమ్మవారికి, మార్కండేయబజారు, తోటబజారులలో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారికి అభిషేకాలు, హోమాలు, సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఆయా ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో అమ్మవార్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. రథోత్సవాలు, ఉత్సవ విగ్రహాల ఊరేగింపులు కనులపండువగా సాగాయి.

జమ్మిచెట్టు వద్ద శమీ పూజలు....

విజయదశమిని పురస్కరించుకొని స్థానిక పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఉన్న పురాతన శమీవృక్షాన్ని(జమ్మిచెట్టు) పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని శమీ పూజలు చేశారు. సంప్రదాయంలో భాగంగా పట్టణంలోని ఆయా ఆలయాల ఉత్సవ మూర్తులను జమ్మిచెట్టు వద్దకు తీసుకురాగా, భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.



కంచికచర్ల నెహ్రూ బొమ్మ సెంటర్‌లో దసరా ఉత్సవాల్లో భాగంగా భక్తి పాటకు భజన చేస్తున్న మహిళలు



ముక్త్యాలలో రాజరాజేశ్వరీదేవి అలంకారంలో అమ్మవారు



తిరుమలగిరిలో ప్రత్యేకాలంకారంలో అమ్మవారు



పేటలో దుర్గాపురంలో శ్రీరాజరాజేశ్వరీదేవి అలంకరణలో అమ్మవారు



పెద్దాపురంలో రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో అమ్మవారు



పేటలో శమీవృక్షం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



పేట నకాశిబజారులో సాగుతున్న రథోత్సవం

నందిగామ మండలంలో...

నందిగామరూరల్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు విజయదశమి పండుగతో ఘనంగా ముగిశాయి. నందిగామ పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మంటపాలలో కొలువుదీరిన అమ్మవారి విగ్రహాలకు గురువారం ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మండల ప్రజలు దసరా పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

అంబారుపేటలో..

మండలంలోని అంబారుపేటలో వేంచేసియున్న సత్యమ్మ అమ్మవారిని అర్చకులు రాజరాజేశ్వరీదేవిగా అలంకరించి మూలమంత్ర హోమాది క్రతువులను వేదోక్తంగా జరిపించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. రాత్రికి అమ్మవారి రథోత్సవం కనులపండువగా సాగింది.

ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ చైర్మన్ మంచాల మాధవరావు, ఈవో సీతారావమ్మ, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

లింగాలపాడులో..


లింగాలపాడులో వేంచేసియున్న లక్ష్మీపేరంటాళ్ల అమ్మవారు, పెద్దవరంలోని అంకమ్మ, గోళ్లమూడిలోని శంభులింగేశ్వరస్వామి ఆలయంలోని పార్వతీదేవి, వీరభద్రస్వామి ఆలయంలోని భద్రకాళి, దాములూరు కూడలిలోని రాజరాజేశ్వరీదేవి, చందాపురం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత, మునగచర్లలోని దుర్గమ్మ, పల్లగిరి గట్టుపై ఉన్న త్రిశక్తి పీఠంలో వేంచేసియున్న కనకదుర్గ, కనక మహాలక్ష్మి, జ్ఞానసరస్వతి అమ్మవార్లు రాజరాజేశ్వరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా ఆలయాలలో సామూహిక కుంకుమ పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి ఆలయాల వద్ద మహిళలు బతుకమ్మలాడారు.

నందిగామ పట్టణంలో..

నందిగామటౌన్: పట్టణంలోని ప్రధాన ఆలయాలతోపాటు ఆయాప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మంటపాల్లోని అమ్మవారి ప్రతిమలకు విజయదశమి సందర్భంగా ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలోని శుకశ్యామలాంబ, వాసవీ కన్యకాపరమేశ్వరీ, మరిడీ మహాలక్ష్మి అమ్మవార్లు రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనతోపాటు శ్రీచక్ర నవవర్ణార్చన మూలమంత్ర హోమాది క్రతువులను శాస్త్రోక్తంగా జరిపించారు. రామలింగేశ్వరనగర్ సాయి అయ్యప్ప ఆలయంలోని మాలికాపురత్తమ్మ అమ్మవారు, నెహ్రూనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలోని పద్మావతి అమ్మవారు, కనకదుర్గనగర్‌లోని దుర్గామాత, రెవెన్యూ కాలనీలోని అంకమ్మ, భద్రకాళి అమ్మవార్లను రాజరాజేశ్వరీదేవిగా అలంకరించి విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయా ఆలయాల ఈవోలు, నిర్వాహకులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



అంబారుపేటలో సత్యమ్మ అమ్మవారు



గోళ్లమూడిలో అమ్మవారు



నందిగామలో ప్రత్యేకాలంకరణలో శుకశ్యామలాంబ అమ్మవారు



వేదాద్రిలో అమ్మవారిని దర్శించుకుంటున్న తన్నీరు నాగేశ్వరరావు



మక్కపేటలో రాజరాజేశ్వరీగా దర్శనమిస్తున్న అమ్మవారు



అంబారుపేటలో కనులపండువగా సాగుతున్న సత్యమ్మ అమ్మవారి రథోత్సవం



మంగొల్లులో అమ్మవారి ఊరేగింపు



శమీపూజ చేస్తున్న ఈవో కిషోర్‌కుమార్, పాలకవర్గ సభ్యులు

గాంధీజీ మానవ గమనాన్ని మార్చిన మహాత్ముడు



నందిగామలో గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నాయకులు



పేటలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య తదితరులు



పెనుగంచిప్రోలులో నివాళులర్పిస్తున్న సర్పంచి వేల్పుల పద్మకుమారి, పంచాయతీ ఉద్యోగులు

నందిగామటౌన్: మహాత్మా గాంధీజీ జీవితం, ఆచరించిన ఆదర్శాలు మానవ చరిత్ర గమనాన్ని మార్చాయని నందిగామ మాజీఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గాంధీ సెంటరు వరకు ర్యాలీగా వెళ్లి మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగన్‌మోహనరావు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న సమాజస్థాపనకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. ఆపార్టీ పట్టణ, మండల కన్వీనర్లు మహ్మద్‌మస్తాన్, మంచాల చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ ఆకుల హనుమంతరావు, చల్లా బ్రహ్మేశ్వరరావు, శ్రీనివాసరావు, సీతయ్య, రమేష్,ప్రసాద్, ఆదాం, జాఫర్, సుభాని, సత్యనారాయణ పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో...

వత్సవాయి: గాంధీజీ జయంతిని వత్సవాయి మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వత్సవాయి గాంధీపార్కు సెంటర్‌లోని బాపూజీ విగ్రహానికి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బొగ్గవరపు వెంకటరాజారావు పూలమాల వేసి నివాళులర్పించారు. మక్కపేటలో సర్పంచ్ చావా దుర్గారాణి, కన్నెవీడులో మల్లెల శివప్రసాద్, భీమవరంలో సర్పంచ్ కారుపాటి మాధురి, దబ్బాకుపల్లిలో సర్పంచ్ కొట్టి నగేష్, వత్సవాయిలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుత్తా శంకరరావు తదితరులు గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కనగాల రమేష్, వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, లేళ్ల నాగేంద్రరెడ్డి, కాటేపల్లి రవి, రూప్లానాయక్, మిట్టకోలు నరేష్ పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే..

గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ కార్యాలయం, పార్కులోని గాంధీజీ విగ్రహాలకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ డీటీవీ కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు. అదేవిధంగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మైన్స్ టౌన్‌షిప్ సీడబ్ల్యూఎస్‌లో మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. గాంధీజీకి జెఎల్ఎం మైన్స్, స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు నివాళులర్పించారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు : మండలంలోని ఆయాగ్రామాల్లో గాంధీజీ జయంతిని నిర్వహించారు. పెనుగంచిప్రోలులో సర్పంచి వేల్పుల పద్మకుమారి సచివాలయ సీనియర్ అసిస్టెంట్ చింతల నాగేశ్వరరావు నివాళులర్పించారు. అనిగండ్లపాడులో నివాళుల్పించిన వారిలో వైఎస్సార్ సీపీ నాయకులు కొత్తపల్లి పెంటయ్య, బి.బ్రహ్మం, కనకపూడి భాస్కరరావు, పి. కోటేశ్వరరావు, కోలా రామారావు, ఊట్ల లక్ష్మయ్య, ఉన్నం శ్రీనివాసరావు ఉన్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న నేతలు



పేట డాంగేనగర్‌లో పూజలు చేస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు



పేటలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే తాతయ్య తదితరులు



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి చిన్నా

జగ్గయ్యపేట అర్బన్: దసరా సందర్భంగా జగ్గయ్యపేటలోని ఆయా ఆలయాలు, మండపాలను నేతలు సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని 1వవార్డు డాంగేనగర్‌లో శ్రీకనకదుర్గ అమ్మవారిని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు దర్శించుకుని పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ముస్లిం మైనార్టీ కార్యవర్గ సభ్యులు షేక్ ఖాదర్‌బాబు, పట్టణ వాలంటీర్ విభాగం అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్, పట్టణ ప్రధానకార్యదర్శి పింగళి నర్సింహరెడ్డి, కర్నాటి శ్రీను పాల్గొన్నారు. స్థానిక శాంతినగర్ పుట్టబజారు ప్రాంతాల్లోని ఆయా మండపాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) సందర్శించి పూజలు చేశారు. సీతారామపురం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్(చిన్నా) పాల్గొన్నారు. ఆయా మండపాలను టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను సందర్శించి అమ్మవార్లకు పూజలు చేశారు.

యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత గాంధీజీ



పేటలో గాంధీజీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు

జగ్గయ్యపేటఅర్బన్: ఆయుధాలతో హింసామార్గంలో సాధించలేనిది, అహింసామార్గం ద్వారా శాంతియుతంగా సాధించవచ్చని ఆచరణలో నిరూపించిన మహాత్మాగాంధీజీ యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం గాంధీ జయంతి, దివంగత ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్ , నాయకులు పాల్గొన్నారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు: వెల్లంకిలోని మహాత్మాగాంధీ విగ్రహానికి నాయకులు, గ్రామస్తులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గాంధీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామరూరల్: స్థానిక మున్సిపల్ కార్యాలయం, సబ్‌జైలు, మండల పరిషత్ కార్యాలయం, బార్ అసోసియేషన్ హాలులో గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతిని నిర్వహించారు. గాంధీజీ, శాస్త్రిలకు నివాళులర్పించిన వారిలో చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ లోవరాజు, సబ్‌జైలు సూపరింటెండెంట్ చదల రామారావు, ఎంపీడీవో ప్రసాదరావు ఉన్నారు.

• అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు







నందిగామ మండలం లింగాలపాడులో గురువారం రాత్రి బతుకమ్మ సంబరాల ముగింపు ఉత్సవాలు వైభవంగా సాగాయి. గ్రామంలోని యువతులు, మహిళలు బతుకమ్మలు తయారుచేసి పూజలు చేశారు. నవదుర్గల అలంకరణ ప్రత్యేకాకర్షణగా నిలిచింది. యువతులు, మహిళలు బతుకమ్మ ఆడిపాడారు.

–నందిగామ రూరల్